రుద్రూర్ పీహెచ్‌సీ తనిఖీ

దవాఖాన సిబ్బందితో మాట్లాడుతున్న కేంద్ర బృందం సభ్యురాలు

రుద్రూర్, జనవరి 10 : మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కేంద్ర బృందం బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసింది. కేంద్ర ఆరోగ్యశాఖ పరిశీలన బృందం కమిటీ సభ్యులు డాక్టర్ సవిత, మాజ్ ఇక్బాల్ కలిసి ఆరోగ్యకేంద్రంలో ఓపీ రిజిస్టర్లు, మందులను పరిశీలించారు. దవాఖాన పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. వారి వెంట డాక్టర్ ఆయేషా, సిద్దిక, సిబ్బంది ఉన్నారు.

ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని వినతి

ఇందల్వాయి, జనవరి 10 : డిచ్‌పల్లిలోని టీయూలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మంత్రి సీతక్కకు హైదరాబాద్‌లో కలిసి ఉద్యోగులు బుధవారం వినతిపత్రం అందజేశారు. యూనివర్సిటీ ఏర్పాటు కోసం తమ భూములను ఇచ్చామని, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ న్యాయం చేయాలని కోరారు. తగిన న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారని ఉద్యోగులు తెలిపారు.

కొనసాగుతున్న దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు

నిజామాబాద్ రూరల్, జనవరి 10 : ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ కొనసాగుతున్నదని రూరల్ ఎంపీడీవో మల్లేశ్ బుధవారం తెలిపారు. మండలంలోని 19 గ్రామాల్లో 8,586 దరఖాస్తులు రాగా.. 24 మంది కంప్యూటర్ ఆపరేటర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారని, ఇప్పటివరకు 79 శాతం పూర్తయిందని తెలిపారు. తప్పులు దొర్లకుండా ఎంపీడీవో మల్లేశ్, తహసీల్దార్ అనిరుధ్, ఎంపీవో మధురిమ పర్యవేక్షిస్తున్నారు.

ఆర్ఎంపీలు, పీఎంపీలు తమ పరిధి దాటి వైద్యం చేయొద్దు

డీఎంహెచ్‌వో సుదర్శనం

ఆర్ఎంపీ, పీఎంపీలకు సూచనలు చేస్తున్న డీఎంహెచ్‌వో సుదర్శనం

ఖలీల్‌వాడి, జనవరి 10 : ఆర్ఎంపీలు, పీఎంపీలు తమ పరిధి దాటి వైద్యం చేయవద్దని జిల్లా వైద్యారోగ్యాధికారి డాక్టర్ సుదర్శనం సూచించారు. జిల్లాలోని ఆర్ఎంపీ, పీఎంపీ, మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులతో బుధవారం సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్యులు హైడోస్ మందులు, ఇంజక్షన్లు ఇవ్వవద్దని అన్నారు. తమ పరిధిని దాటి వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో వైద్యులు శ్రీలత, గంగాధర్, వెంకటేశ్, రమ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టిసారించాలి

సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ దండు నీతూకిరణ్

ఖలీల్‌వాడి, జనవరి 10 : పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టిసారించాలని నగర మేయర్ దండు నీతూకిరణ్ అన్నారు. నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉన్న మేయర్ చాంబర్‌లో మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తాగునీటి సరఫరా విషయంలో శ్రద్ధ వహించాలని, నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెత్త రోడ్లపై వెయ్యకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, మున్సిపల్ వాహనాలను కాలనీల్లో తిప్పి.. చెత్తను సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మురళీమోహన్‌రెడ్డి, ఇంజినీర్లు మురళి, శంకర్, సల్మాన్‌ఖాన్, ఇన్‌చార్జి ఎంహెచ్‌వో సాజిద్‌అలీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ప్రభుదాస్, సల్మాన్‌రాజ్, ప్రశాంత్, శ్రీకాంత్, సునీల్, మహిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యం కలిగి ఉండాలి

విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణుల సూచన

విద్యార్థులకు సూచనలు చేస్తున్న వ్యక్తిత్వ వికాస నిపుణుడు

ధర్పల్లి, జనవరి 10 : విద్యార్థులు ఉన్నత లక్ష్యం కలిగి ఉండాలని, లక్ష్యం లేని చదువు గమ్యం లేని ప్రయాణం లాంటిదని వ్యక్తిత్వ వికాస నిపుణులు, ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్లు వెంకటేశ్, లాభిశెట్టి మహేశ్ అన్నారు. మండల కేంద్రంలోని లిటిల్ హార్ట్స్ పాఠశాలలో మండలంలోని అన్ని పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువుతోపాటు ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే మొదటి అడ్డంకి భయమేనని, భయాన్ని వీడి.. పట్టుదల, క్రమశిక్షణతో ముందుకు సాగితేవిజయం సాధించగలరని సూచించారు. ఎస్సెస్సీ వార్షిక పరీక్షలకు సంబంధించి పలు సూచనలు చేశారు. ప్రణాళికతో చదివితే మంచి మార్కులు సాధించవచ్చని తెలిపారు. ముందుగా కార్యక్రమాన్ని ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బీఏ శ్రీకాంత్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రజీ యొద్దీన్ అస్లాం, జ్యోతి, హెచ్ఎం సాధన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఉద్యోగుల సమ్మె

సమ్మె చేస్తున్న ఎల్ఐసీ ఉద్యోగులు

ఖలీల్‌వాడి, జనవరి 10 : ఎల్ఐసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం గంటపాటు సమ్మె నిర్వహించారు. జేఏసీ నాయకులు సక్కి సత్యనారాయణ, గంగోని శ్రీధర్, చంద్రశేఖర్ పవర్ మాట్లాడుతూ.. తక్షణమే ఉద్యోగులకు వేతన సవరణ చేయాలని, యాజమాన్యం కాలయాపన చేస్తుండడంతో ఈ సమ్మె చేపట్టినట్లు తెలిపారు. న్యూ పెన్షన్ స్కీంలో యాజమాన్యం వాటా 14 శాతానికి పెంచాలని, పాత పెన్షన్ విధానాలతో ఉద్యోగులందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఉద్యోగులందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎల్ఐసీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీకి తక్షణమే రిక్రూట్‌మెంట్ చేపట్టాలని డిమాండ్ చేశారు. సమ్మెలో బ్రాంచ్ అధ్యక్షుడు సక్కి ఆనంద్‌కుమార్, కార్యదర్శి సక్కి సత్యనారాయణ, కేపీ శివశంకర్, పీఎస్ సామ్రాట్, గంగాధర్, క్లాస్ -1 ఆఫీసర్స్ ఫెడరేషన్ నాయకురాలు కల్పన, డెవలప్‌మెంట్ అధికారి, సంఘం నాయకులు గంగోని శ్రీధర్, ఏడీ శ్రీనివాస్, గోపాల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంస్కృతీసంప్రదాయాలపై అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జడ్పీ చైర్మన్ విఠల్‌రావు

నందిపేట్, జనవరి 10: మండలంలోని తల్వేదలో నిర్మల్ జిల్లా భైంసాలోని ఖత్‌గామ్ వేదం తపోవన్ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన 8 నుంచి 9 తరగతులకు చెందిన 240 మంది విద్యార్థులు గ్రామదర్శిణి పేరుతో గ్రామ సందర్శకు వచ్చారు. సంస్కృతీసంప్రదాయాలు, పంటల సాగు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎండీ శ్రీనివాస్, కరస్పాండెంట్ ప్రకాశ్, ప్రిన్సిపాల్ వరలక్ష్మి, సర్పంచ్ చందనా సాయారెడ్డి, ఎంపీటీసీ లింగన్న, సర్పంచులు వాణీ తిరుపతి, విజయారవీందర్‌రావు, ఉపసర్పంచులు చీంరాజ్‌పల్లి, మాయాపూర్ పాల్గొన్నారు.

'వయోవృద్ధుల పోషణ బాధ్యతను విస్మరించొద్దు'

కమ్మర్‌పల్లి, జనవరి 10: మండలంలోని కోనసముందర్‌లో బుధవారం ఆర్మూర్ ఆర్డీవో వినోద్‌కుమార్ వయోవృద్ధుల సందర్శన చట్టంపై ఒక కుటుంబానికి అవగాహన కల్పించారు. గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలి కుమారుడు ఉపాధి నిమిత్తం గల్ఫ్‌లో ఉంటున్నాడు. ఆమె కోడలు ఆ వృద్ధురాలి పోషణను సరిగా చూసుకోవడం లేదని, వయోవృద్ధుల సంరక్షణ చట్టం మేరకు అధికారులకు విన్నవించుకుంది. దీంతో ఆర్డీవో బుధవారం గ్రామానికి వచ్చి వృద్ధురాలి కోడలికి కౌన్సెలింగ్ నిర్వహించారు. వయోవృద్ధురాలి సంరక్షణ చట్టం కింద వృద్ధుల పోషణ బాధ్యత వారసులదేనని వివరించారు. వృద్ధురాలిని సరిగ్గా చూసుకోవాలని సూచించారు.

'గృహలక్ష్మి' లబ్ధిదారుల ఆందోళన

వేల్పూర్/భీమ్‌గల్/మోర్తాడ్/బాల్కొండ/ఏర్గట్ల, జనవరి 10: గృహలక్ష్మి పథకం కింద బీఆర్ఎస్ ప్రభుత్వం తమకు ఇండ్లు మంజూరు చేసిందని, వీటిని రద్దు చేస్తున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటిందంటూ లబ్ధిదారులు ఆందోళనలు నిర్వహించారు. బుధవారం బాల్కొండ నియోజకవర్గంలోని అన్ని తహసీల్ కార్యాలయాల వద్ద గృహలక్ష్మి లబ్ధిదారులు ధర్నా నిర్వహించారు. తమకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో తొలి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. వివిధ గ్రామాల లబ్ధిదారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజలను భాగస్వాములను చేయాలి

మాక్లూర్, జనవరి10: వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ప్రజలను భాగస్వాములను చేయాలని జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు అన్నారు. కల్లడిలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంపీడీవో జైక్రాంతి, వైస్ ఎంపీపీ సుక్కి సుజాత, సర్పంచ్ లావణ్యాగౌడ్, ఉప సర్పంచ్ మణిగౌడ్, ఏపీవో ఓంకార్, పీఆర్ ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలు త్వరగా అందించాలి

ఆర్మూర్‌టౌన్,జనవరి10: ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న ప్రజలకు పథకాలు త్వరగా అందించాలని ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి కోరారు. ఆలూర్‌లో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల క్యాలెండర్లను బీజేపీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.

'అక్షరమా సలాం' పాట ఆవిష్కరణ

ఆర్మూర్‌టౌన్, జనవరి10: ఎంపీపీ పస్క నర్సయ్య రచించిన అక్షరమా సలాం పాటను బుధవారం పట్టణంలోని క్షత్రియ కల్యాణ మండపంలో ఆవిష్కరించారు. కార్యక్రమానికి ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసిం, తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ కనకయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ పస్క నర్సయ్య, జడ్పీటీసీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్ల ర్యాలీ

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న లారీ డ్రైవర్లు

ఆర్మూర్‌టౌన్, జనవరి10: కేంద్ర ప్రభుత్వం తెచ్చిన హిట్ అండ్ రన్ చట్టాలని అమలు చేయవద్దంటూ పట్టణంలోని లారీ డ్రైవర్లు బుధవారం లారీలతో ర్యాలీ నిర్వహించారు. లారీ డ్రైవర్ల యూనియన్ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి చట్టాలతో తాము ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

పరస్పర సహకార సమాఖ్య కార్యవర్గం ఎన్నిక

ఇందల్వాయి, జనవరి 10 : మండలకేంద్రంలోని టీటీసీలో మహిళా పరస్పర సహకార సమాఖ్య 76వ కార్యవర్గ సమావేశాన్ని సమాఖ్య అధ్యక్షురాలు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఆర్డీవో చందర్‌నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లోని నిరుపేదలతో నూతనంగా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి వారికి లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సెర్ప్ ఏపీడీ మధుసూదన్, వెంకట్, శ్రీనివాస్, సంధ్యారాణి, నీలిమ, సాయిలు, రాందాస్, రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

'వాటర్‌ప్లాంట్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి'

ఇందల్వాయి, జనవరి 10 : మండలంలోని తిర్మన్‌పల్లిలో రైల్వేగేటు పక్కన ఉన్న వాటర్‌ప్లాంట్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్ వెంకట్రావుకు ఎంపీటీసీ చింతల దాసు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ అనుమతి లేకుండా, నీటి శుద్ధి లేకుండా నీటిని విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

ఇందల్వాయి, జనవరి 10 : 67వ స్కూల్ గేమ్స్ జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు మెంట్రాజ్‌పల్లి క్రీడాకారిణి తెడ్డు నవ్య (సాంఘిక సంక్షేమ కళాశాల -సుద్దపల్లి విద్యార్థి) ఎంపికైనట్లు వైస్ ప్రిన్సిపాల్ దీప్తి వాణి తెలిపారు. ఈనెల 28 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఛత్తీస్‌గడ్‌లో నిర్వహించే పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మెంట్రాజ్‌పల్లి గ్రామ యువకులు సురేశ్, గంగాధర్, సాయిలు, సూరజ్, కిరణ్ బుధవారం నవ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ దీప్తివాణి, వనిత, వ్యాయామ ఉపాధ్యాయిని లత, కోచ్ మౌనిక, పీఈటీ మౌనిక పాల్గొన్నారు.

ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

నిజామాబాద్ క్రైం, జనవరి 10 : వరుస చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్న హర్యానా రాష్ట్రానికి చెందిన ఇద్దరు దొంగలను నిజామాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. జల్సాలకు అలవాటు పడిన వారు చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఏసీపీ కిరణ్‌కుమార్ తన కార్యాలయంలో బుధవారం వెల్లడించారు. హర్యానా రాష్ట్రంలోని ఫతేపూర్ జిల్లా ఫరీదాబాద్ పరిధిలోని మాద్లాపూర్‌కు చెందిన కంట్రాక్టర్ డ్రైవర్ సాహిల్‌ఖాన్, పొక్లెయిన్ డ్రైవర్ మహ్మద్ అర్షాద్ అక్కడ పలు ప్రాంతాల్లో చోరీలు చేశారని తెలిపారు. సాహిల్‌ఖాన్ బాలికపై లైంగికదాడి కేసులో జైలుకు వెళ్లి ఇటీవల విడుదలైనట్లు వెల్లడించారు హర్యానాలో యమహా ఆర్-15 బైక్‌ను చోరీ చేసిన వీరు.. బైక్‌పై నిజామాబాద్‌కు చేరుకొని వరుస చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడినట్లు వివరించారు. ఈనెల 4న జక్రాన్‌పల్లి పరిధిలోని వేంకటేశ్వర్ కాలనీ వద్ద సువర్ణ అనే మహిళ మెడలో నుంచి రెండు తులాల బంగారు పుస్తెలతాడును తెంచుకొని పరారయ్యారు. అదేరోజు జక్రాన్‌పల్లి పరిధిలో మోడల్ స్కూల్ వద్ద జయశ్రీ అనే మరో మహిళ మెడలో నుంచి గొలుసును చోరీ చేసేందుకు యత్నించి అక్కడినుంచి పారిపోయారు. ఇందల్‌వాయి పోలీస్‌స్టేషన్ పరిధిలోని చంద్రాయన్‌పల్లి బస్టాండ్ వద్ద ఓ మహిళ మెడలో నుంచి గొలుసు దొంగిలించారు. అనంతరం సూర్యాపేట శాంతినగర్ బస్‌స్టాప్ వద్ద కిరణా షాపులో కూర్చున్న ఓ క మహిళ మెడలో నుంచి గొలుసు చోరీ చేశారు. పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను ఈనెల 9న డిచ్‌పల్లి సీఐ కృష్ణ, జక్రాన్‌పల్లి ఎస్సై తిరుపతి.. జక్రాన్‌పల్లి మండలంలోని గన్యాతండా వద్ద పట్టుకొని విచారించగా నేరాన్ని నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి వారి నుంచి రెండు తులాల బంగారు గొలుసు, మరో 2 రోల్డ్ గోల్డ్ చైన్లతోపాటు ఆర్-15 బైక్, రెడు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. నిందితులను పట్టుకున్న డిచ్‌పల్లి సీఐ కె.కృష్ణ, జక్రాన్‌పల్లి ఎస్సై తిరుపతి సిబ్బంది ప్రసాద్, రాజేశ్వర్, భూపతి, భూమేశ్, సతీశ్, రాము, సర్దార్, రాములును సీపీ కల్మేశ్వర్ అభినందించారు.

క్రీడలతో మానసికోల్లాసం

బోధన్ రూరల్, జనవరి 10: సాలూరా మండల కేంద్రంలో బుధవారం సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్దన్ ఆధ్వర్యంలో క్రికెట్‌టోర్నమెంట్‌ను సాలూరా తహసీల్దార్ మల్లయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో బుయ్యన్ చంద్రకళ, ఎంపీటీసీ కండెల సవిత, డాక్టర్ శైలేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించాలి

శక్కర్‌నగర్, జనవరి 10: పారిశుద్ధ్యంపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని బోధన్ జిల్లా ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ శివశంకర్ సూచించారు. బుధవారం బోధన్ పట్టణం తట్టికోట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సుతోపాటు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ భుక్య స్వరూప, W/o. మోహన్, R/o. H.No. 2-67, చౌడు తాండ, రహత్‌నగర్ గ్రామం, భీమ్‌గల్ మండలం, నిజామాబాద్ జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన RCC బిల్డింగ్ H.No. 2-70/A మరియు దీని యొక్క ఖాళీ స్థలం మొత్తం విస్తీర్ణం: 125.12 చ.గజాలు, కొత్తకొండ, రహత్‌నగర్ గ్రామం, భీమ్‌గల్ మండలం, నిజామాబాద్ జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనభాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినములలోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 10-01-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్దార్థనగర్, సిరిసిల్ల. జి॥ రాజన్న సిరిసిల్ల.

సెల్‌ఫోన్ అప్పగింత

బాల్కొండ, జనవరి 10: మండల కేంద్రానికి చెందిన దుగ్గెం రాజ్‌కుమార్‌కు చెందిన మొబైల్ ఆరు నెలల క్రితం పోయింది. దానిని సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో ఆచూకీ తెలుసుకొని బుధవారం మొబైల్‌ను బాధితుడికి అప్పగించినట్లు సీఐ గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఎస్సై గోపి పాల్గొన్నారు.

చెరువును కాపాడండి

బాల్కొండ, జనవరి 10: బాల్కొండ పెద్ద చెరువును భూకబ్జాదారుల నుంచి కాపాడాలని కోరుతూ వీడీసీ సభ్యులు తహసీల్దార్ శ్రీధర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. వీడీసీ అధ్యక్షుడు అశోక్, ఆర్కరి గంగాధర్, సంజీవ్‌గౌడ్, తోట గంగాకిషన్, నర్సయ్య, సాయిలు సభ్యులు కోరారు.

అక్రమ మైనింగ్ అడ్డాపై దాడులు

- 10 మంది అరెస్టు, రెండు జేసీబీలు, ఆరు టిప్పర్లు సీజ్

నిజామాబాద్ క్రైం/రెంజల్, జనవరి 10: రెంజల్ మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం సమీపంలో నిర్వహిస్తున్న అక్రమ మైనింగ్ అడ్డాపై టాస్క్‌ఫోర్స్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. టాస్క్‌ఫోర్స్ బృందం మెరుపు దాడి చేశారు. రెంజల్, సాటాపూర్ శివారులో అక్రమంగా మొరం తవ్వకాలు నిర్వహిస్తున్న 10 మందిని అరెస్ట్ చేయడంతోపాటు రెండు జేసీబీలు, ఆరు టిప్పర్లను సీజ్ చేసిన్నట్లు వెల్లడించారు. నిందితులను, సీజ్ చేసిన వాహనాలను రెంజల్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.

విద్యార్థులకు ఆట వస్తువుల వితరణ

మాక్లూర్, జనవరి 10: రాంచంద్రాపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం హెచ్ఎం రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు విద్యార్థులకు క్రీడాసామగ్రిని, వస్తువులు అందజేశారు. వయోవృద్ధులకు బ్లాంకెట్స్, చేతికర్రలు అందజేశారు. వయోవృద్ధుల చట్టంపై అవగాహన కల్పించారు. సర్పంచ్ వెంకన్న, ఎంపీటీసీ పెద్దులు, హెచ్ఎం స్వప్నకుమారి, సీనియన్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు భూమన్న, కార్యదర్శి ఎన్.రాజారెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, కోశాధికారి రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

బోధన్ కేంద్రంగా గంజాయి విక్రయాలు

శక్కర్‌నగర్, జనవరి 10:బోధన్ కేంద్రంగా గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈనెల 9న బోధన పట్టణం ఆచన్‌పల్లి ప్రాంతానికి చెందిన షేక్ అహ్మద్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని చేపట్టిన విచారణలో పలు విషయాలను కనిపెట్టారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఆచన్‌పల్లికి చెందిన షేక్ అహ్మద్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా పలు ఆసక్తికర విషయాలు వెలుగుచూసాయి. నిత్యం కూరగాయల వ్యాపారం చేసుకునే వ్యక్తి, ఈ వ్యాపారం వెనుక సుమారు మూడేళ్లుగా గంజాయి విక్రయించినట్లు గుర్తించారు. ఇతనితో పాటు బోధన్‌లో మరో వ్యక్తి కూడా గంజాయి విక్రయాలు చేస్తున్నట్లు గుర్తించారు. బోధన్‌లో లభ్యమైన వ్యక్తితో పాటు అతనికి గంజాయి విక్రయించే కొండల్‌వాడీ ప్రాంతానికి చెందిన ఓ మహిళను రిమాండ్‌కు తరలించారు. సదరు మహిళకు గంజాయి విక్రయిస్తున్న నాందేడ్, నాయిగాంలకు చెందిన ఇద్దరిని గుర్తించారు. వారిపై కేసులు నమోదు చేసిన పోలీసు అధికారులు, వారిని కూడా పట్టుకునే పనిలో ఉన్నట్లు సమాచారం.

గంజాయి సేవిస్తున్న యువకుల గుర్తింపు..

నిందితుడి వద్ద గంజాయి కొనుగోలు చేసి సేవిస్తున్న యువకులను పోలీసులు గుర్తించారు. ఎడపల్లి మండలంలో, బోధన్ పట్టణంలోని పలు కాలనీలకు చెందిన యువకులు కొనుగోలు చేస్తున్నట్లు గుర్తించారు. కొంతమందికి ఈనెల 9న రాత్రి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇంకా కొంతమందికి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించే దిశగా పోలీసులు చర్యలు చేపడుతున్నారు.

ఘనంగా సంక్రాంతి సంబురాలు

బోధన్/నందిపేట్/ఆర్మూర్, రుద్రూర్ (కోటగిరి), జనవరి 10: బోధన్ పట్టణంలోని శ్రీసాయిప్రసన్న హైస్కూల్‌లో బుధవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హైస్కూల్ చైర్మన్ పూదోట జయప్రకాశ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. నందిపేట్ మండల కేంద్రంలోని కేదారేశ్వర డిస్టిబ్యూషన్ అండ్ ఏజెన్సీస్ ఆధ్వర్యంలో శ్రీసాయి కళాశాలలో సంక్రాంతి సంబురాలు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సర్పంచ్ సాంబారు తిరుపతి, ఎంపీటీసీ ఎలిగేటి రాజు, ప్రముఖ ఇంద్రజాలికుడు మ్యాజిక్ రాజు, కళాశాల డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల, పలు ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. కోటగిరి మండలకేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో బుధవారం సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేషధారణల్లో చేపట్టిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వేడుకలను జడ్పీటీసీ సభ్యుడు శంకర్ పటేల్ ప్రారంభించారు.

ఉపాధ్యాయులతో మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషాఫాతిమా, జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజితా యాదవ్

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

ఎడపల్లి, జనవరి 10: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను విద్యార్థులు బుధవారం సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషాఫాతిమా, జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజితా యాదవ్ ఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సాయిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఐకేపీ వీవోలో అక్రమాలపై చర్యలేవీ'

రెంజల్, జనవరి 10: మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ రజిని అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఏపీఎ